'అయ్యో'రికి లేదు చాక్'పీస్'

విద్యాశాఖలో గ్రాంట్లపై అస్పష్టత
పాఠశాలల నిర్వహణకు నిధుల లేమి
గత ఏడాదిలోనూ 80శాతం పెండింగ్

ప్రజాశక్తి - తిరుపతి

విద్యాశాఖలో గ్రాంట్ల గలాటా మొదలయ్యింది. బోధనకు అవసరమైన సామాగ్రి, గ్రంథాలయం, ప్రయోగశాల, స్టేషనరీ, విద్యుత్ బిల్లులు, పరీక్షల నిర్వహణ కోసం సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా విడుదల చేసే నిధుల జాప్యంలో తీవ్ర అలసత్వం నెలకొంటోంది. గత రెండేళ్లుగా అరకొర నిధులతో సరిపెడుతున్న ప్రభుత్వంపై అయ్యోర్లలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. గతేడాదిలో కేవలం 20 శాతం మాత్రమే విడుదల చేయడం, మిగిలిన 80 శాతం నిధుల విడుదలపై అస్పష్టత ఉండటం, ఈ ఏడాదికి ఏం చేయాలి బాబోయ్ అంటూ ప్రధాన ఉపాధ్యాయులు తలలు పట్టుకునే పరిస్థితి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నెలకొంది.

సాధారణంగా స్కూల్ మెయింటినెన్స్ గ్రాంట్ విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది. 1 నుంచి 30 వరకు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు పదివేల రూపాయలు, 30 నుంచి 100 మంది విద్యార్థులు ఉంటే 25 వేల రూపాయలు, 100 నుంచి 250 మంది విద్యార్థులు ఉంటే 50వేల రూపాయలు, 250 నుంచి 1000 మంది విద్యార్థులు ఉంటే 75 వేల రూపాయలు, ఆపైన విద్యార్థులు ఉంటే1 లక్ష రూపాయలు చొప్పన గ్రాంట్లను ప్రభుత్వం విడుదల చేయాలన్న నిబంధన ఉన్నట్లు తెలుస్తోంది. అయితే గత రెండేళ్ల కాలంలో పాఠశాల నిర్వహణకు అయ్యే నిధులను సమకూర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. గత ఏడాది జిల్లాకు కేవలం 20 శాతం నిధులు మాత్రమే వచ్చినట్లు ఉపాధ్యాయ సంఘాల నేతలు పేర్కొంటున్నారు. మిగిలిన 80శాతం నిధుల పైన ఇప్పటివరకు అస్పష్టత ఉందంటూ వాపోతున్నారు. ఇలా ఈ ఏడాది కూడా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు రావాల్సిన 40 కోట్ల రూపాయల పైనా సందిగ్ధం నెలకొనడం, ఆ భారమంతా ప్రధాన ఉపాధ్యాయులపై పడుతోంది. దీంతో భారాన్ని తాము మోయలేమంటూ అయ్యోర్లు లబోదిబోమంటుడటం గమనార్హం.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను గంజాయి కేసులో ఇరికించారు

మా బిడ్డను కాపాడండి

ఎస్‌పికి తల్లిదండ్రుల మొర

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఏ తప్పు చేయని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పై గంజాయి కేసు పెట్టి రిమాండ్‌కు పంపారని, పుత్తూరు పోలీసుల నుంచి తన బిడ్డను కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. వాస్తవానికి వైసిపి మద్దతుదారు ఎఫ్ఐఆర్‌లో ఉంటే ఆ పేరు బదులో తన కొడుకును రిమాండ్‌కు పంపారని మీడియా ఎదుట కన్నీరుమున్నీరయ్యారు. ఈ మేరకు అనంతపురం రేంజి డిఐజి అమ్మిరెడ్డికి, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి.

పుత్తూరు పట్టణంలో గంజాయి వ్యాపారం చేస్తూ పట్టుబడిన వారిలో అధికార పార్టీ మద్దతుదారు డబ్బాల బాలుకు బదులు తన కొడుకు బాలవెంకట శివసాయిని కుట్రపూరితంగా పుత్తూరు పోలీసులు గంజాయి కేసులో ఇరికించి రిమాండ్ కు పంపారని తల్లిదండ్రులు డీఐజీ అమ్మిరెడ్డి తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి చెప్పుకుని బోరున విలపించారు. పుత్తూరు పట్టణానికి చెందిన నాగభూషణం, కల్పన అనే దంపతులు బుధవారం సాయంత్రం తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ లో సిపిఎం పార్టీ నేత కందారపు మురళితో పాటు వెళ్లి పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తమ కన్న కొడుకు బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చేసి బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా రిసోర్స్ ప్రో కంపెనీలో పనిచేస్తున్నారని వారు తెలిపారు. గతంలో ఏ నేర చరిత్ర తమ కుమారుడికి లేదని అన్యాయంగా పుత్తూరు పోలీసులు కేసులో ఇరికించి డబ్బాల బాబు ఎ8 నిందితునిగా ఉంటే తమ బిడ్డనే అలియాస్

డబ్బాల బాబుగా మార్చి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారని తెలిపారు. సమాజంలో ప్రశాంత జీవనం గడుపుతూ ముగ్గురు అమ్మాయిలు, ఒక కుమారుడితో క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని గడుపుతున్న తమకు ఈ ఘటన షాకింగ్ గా ఉందని, గత వారం రోజులుగా ఇంటి బయటకు కూడా రాకుండా తీవ్రమైన వేదనతో కుమిలిపోతున్నామని విలపించారు. నేరం జరిగినట్టు ఎఫ్ఐఆర్లో పేర్కొన్న సమయంలో తమ కొడుకు బెంగుళూరులో డ్యూటీలో ఉన్నారని, దానికి సంబంధించిన పత్రాలు పోలీసుల అధికారులకు చూపారు. డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డిలు దంపతులైన నాగభూషణం, కల్పనల గోడును విన్నారు. తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. లోతుగా పరిశీలించి తక్షణం నివేదిక ఇవ్వాలని పుత్తూరు డిఎస్పి వై. శ్రీనివాసరావును ఆదేశించారు.

ఫ్లోటింగ్ సోలార్ మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

రామాపురం వద్ద గల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ లో మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ హరిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రామాపురం వద్ద మరమ్మత్తులకు గురైన ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ (నీటి పైన తేలియాడే సోలార్ పలకలు) ను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలో విద్యుత్ అవసరాల కోసం శ్రీకాళహస్తి సమీపంలోని రామాపురం రిజర్వాయర్ లో స్మార్ట్ సిటీ నిధులతో 4 మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను నగరపాలక సంస్థ లో వినియోగిస్తున్నామని అన్నారు. ఈ ప్లాంట్‌లో 15330 సోలార్ పలకలు ఏర్పాటు చేశారన్నారు. ఇటీవల గాలి, వాన వలన రిజర్వాయర్‌లో అలల తాకిడి ఎక్కువ కావడంతో నీటిపై తేలియాడే సోలార్ పలకలు మరమ్మత్తులకు గురయ్యాయని అన్నారు. 2800 పలకలు పాక్షికంగాను, 200 పలకలు పూర్తిగా మరమ్మత్తులకు గురయ్యాయని అన్నారు. ఆలస్యంగా పనులు జరుగుతున్నాయని, సిబ్బందిని ఎక్కువ మందిని పెట్టి త్వరగా మరమ్మత్తులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. అలాగే అలలను నిరోధించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం కే.పీ.కెనాల్ , రామాపురం వాటర్ పంపింగ్ కేంద్రాలను కమిషనర్ పరిశీలించి నీటి సరఫరాపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి. ఈ. మోహన్, ఎల్ అండ్ టి సంస్థ ప్రతినిదులు ఉన్నారు.

పార్వేటి మండపం కూల్చివేతకు సిఐటియు ఖండన

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

శతాబ్దాల కిందటి చారిత్రక కట్టడం... తిరుమల ప్రజలతోనూ, భక్తులతోనూ పెంచుకున్న అనుబంధాన్ని టిటిడి అధికారులు కూలగొట్టారు. భక్తులు, ప్రజల మనోభావాలతో సంబంధం లేకుండా టీటీడీ వ్యవహరిస్తున్న తీరుకు మరో ఉదాహరణ ఈ కూల్చివేత. టిటిడి తీరును సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. శ్రీకష్ణదేవరాయలు హయాంలో శతాబ్దాల కిందట నిర్మించిన పార్వేటి మండపాన్ని టీటీడీ అధికారులు ఏకపక్షంగా కూల్చివేయటం అసమంజసమైన చర్యగా అభివర్ణించారు. అభివద్ధి కార్యక్రమాలకు అవసరమైన స్థలం ఉండగా, పార్వేటి మండపాన్ని కూలగొట్టడం ఏరకంగా సమర్థనీయమో టీటీడీ యాజమాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని టిటిడి యాజమాన్యం తేలిగ్గా తీసుకొని కూల్చివేయడం అన్యాయమన్నారు. తిరుమల కొండపై అన్నమయ్య నివాసం ఉన్న ఇంటిని ఆయన పూజలు చేసిన మండపాన్ని కూల్చివేసి టిటిడి అధికారులు తప్పు చేశారని, వాటి పునర్నిర్మాణం జరగాలని, పోరాటం జరుగుతున్న సమయంలో మరో అన్నమయ్య గురుతుని చెరిపి వేయడం దారుణమని అభిప్రాయపడ్డారు. తక్షణం టిటిడి యాజమాన్యం ఇలాంటి తప్పుడు వైఖరులను మానుకోవాలని ప్రస్తుత స్థానంలోనే పార్వేటి మండపాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి నవీన్‌కుమార్‌రెడ్డి టిటిడి తీరుపట్ల అభ్యతరం వ్యక్తం చేశారు. పార్వేటి మండపం కూల్చవద్దని కోరారు.

పునరుద్ధరిస్తున్నాం : టిటిడి

శిథిలావస్థకు చేరుకున్న పార్వేట మండపాన్ని పునరుద్ధరిస్తున్నాం తప్ప, మండపాన్ని కూల్చివేయడం లేదని టిటిడి ఓ ప్రకటనలో వివరణ ఇచ్చారు. పాపవినాశనం మార్గంలోని పార్వేట మండపం జీర్ణావస్థకు చేరుకోవడంతో ఆ మండపాన్ని పునరుద్ధరిస్తున్నామని పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో రూ.2.07 కోట్లతో జులై 4నుంచి జీర్ణోద్ధరణ పనులు ప్రారంభించినట్లు పేర్కొంది.

నేడు, రేపు సిఐటియు ప్రాంతీయ సమావేశాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఈనెల 6, 7 తేదీల్లో గురు, శుక్రవారం జరిగే ప్రాంతీయ సిఐటియు సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ సిఐటియు ట్రేడ్ యూనియన్ కింద 70 లక్షల మంది ఉద్యోగకార్మికులు ప్రాతినిధ్యం వహించే అతిపెద్ద కార్మిక సంస్థని, కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు చేస్తోందన్నారు. అనేక పోరాటాల ఫలితంగా నిర్మించిన ప్రభుత్వరంగం ధ్వంసమవుతోందని, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించడాన్ని సిఐటియు వ్యతిరేకిస్తోందన్నారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించే దిశగా ఈ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల నుంచి నాయకులు హాజరవుతారని తెలిపారు.

హైరిస్క్ సిజేరియన్ ఆపరేషన్ సక్సెస్

50 ఏళ్ల వయసులో కవలలకు జన్మనిచ్చిన సిద్ధమ్మ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

చిత్తూరు జిల్లా వరత్తూరు గ్రామానికి చెందిన సిద్ధమ్మ పిల్లల లేని కారణంగా తమిళనాడులో ఐవీఎఫ్ పథకం ద్వారా సంతాన ఉత్పత్తి కేంద్రం వారి సహాయంతో గర్భాన్ని దాల్చి సిజేరియన్ ఆపరేషన్ ద్వారా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చిందని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డి.పార్థసారధి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ గత నెల రెండో తేదీన సిద్ధమ్మ 8 నెలల గర్భవతిగా ప్రసూతి ఆసుపత్రిలో చేరిందన్నారు. ఆర్థిక భారంతో ప్రసూతి ఆసుపత్రికి వచ్చిన సిద్ధమ్మకు రక్తపోటు, రక్తహీనత ఉన్నాయని, కవలలు కడుపులో ఉన్నారని గుర్తించామన్నారు. హైరిస్క్ కేసుగా పరిగణించి సిద్ధమ్మకు రక్తపోటుకు మందులను అందిస్తూ రెండు బాగ్స్ రక్తం ఎక్కించి వైద్యం అందించామన్నారు. జూన్ 23న డాక్టర్ సునీత,



డాక్టర్ సంధ్య సిద్ధమ్మకు సిజేరియన్ ఆపరేషన్ చేసి 2.1, 2 కిలోల బరువు గల ఇద్దరు మగ కవలలకు కాన్పు చేశారన్నారు. మంగళవారం సిద్ధమ్మ సంపూర్ణ ఆరోగ్యంతో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారని, ఇంతటి క్లిష్టమైన కేసును ఎంతో పర్యవేక్షణతో వైద్యం అందించిన వైద్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

తిరుపతిలో డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తాం : డిప్యూటీ మేయర్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

తిరుపతి నగరంలోని అన్ని ఏరియాల్లో దెబ్బతిన్న డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ ఇందిరానగర్లో జరుగుతున్న డ్రైనేజీ

పనులను డివిజన్ కార్పొరేటర్ హనుమంత్ నాయక్, వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు ఐ.సి.ఎస్ రెడ్డి, డివిజన్ వైసిపి అధ్యక్షురాలు గంగులమ్మతో కలిసి భూమన అభినయ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి అభివద్ధికి తమ కార్పొరేటర్లు అంతా పూర్తి స్థాయిలో పని చేస్తున్నామని, నిరంతరం ఏరియాల్లో తిరుగుతూ ప్రజల సమస్యలని అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కషి చేస్తున్నామన్నారు. ఇందిరానగర్ సెంటర్లో నిత్యం మందుబాబులు, ఆకతాయిలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని భూమన అభినయ్ దష్టికి తీసుకురాగా, వెంటనే ఫోన్ ద్వారా వెస్ట్ పోలీస్ స్టేషన్ సి.ఐ తో మాట్లాడుతూ పోలీస్ ఫికెట్ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఈ రవీంధ్ర రెడ్డి, డివిజన్ నాయకులు సునీల్ యాదవ్, రాజు, గౌరీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

పిఎం ప్రాజెక్ట్ మానిటరింగ్ పోర్టల్ ప్రాజెక్టు అంశాలపై సమీక్ష

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

ప్రధాన మంత్రి ప్రాజెక్ట్ మానిటరింగ్ పోర్టల్ నందు సూచించిన ప్రగతి అంశాలపై దష్టి పెట్టాలని ఆర్ అండ్ బి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పి.ఎస్.ప్రద్యుమ్న సూచించారు. బుధవారం ఉదయం కేంద్ర కేబినేట్ సెక్రటరీ , ఆర్ అండ్ బి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ఆర్ అండ్ బి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి, రైల్వేలకు భూసేకరణ , ఆటవీ అనుమతులు, ఎ పి ఐ ఐ సి భూముల వివరాలు, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల నిర్మాణాలు, జాతీయ రహదారుల వంటి వాటి పై పురోగతి వుండాలని సూచించారు. ఈ వర్చువల్ సమావేశంలో లాండ్ అక్విజేషన్ డి టి భాస్కర్ పాల్గొన్నారు.

తిరుమలలో 'ఆక్టోపస్' దళం మాక్ డ్రిల్

ప్రజాశక్తి - తిరుమల

అధునిక టెక్నాలజితో తిరుమలలో పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉందని, ఎలాంటి భద్రతాపరమైన సమస్యనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఆక్టోపస్ అదనపు ఎస్పీ నగేష్ బాబు తెలిపారు. బుధవారం పిఎసి- 4లోని సమావేశ మందిరంలో తిరుమల అదనపు ఎస్పీ ముని రామయ్యతో కలిసి ఆయన ఆక్టోపస్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, వైద్య, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలలో తరచుగా ఇటువంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా భద్రత లోపాలను అధిగమించవచ్చున్నారు. సంఘ విద్రోహులు తిరుమలలోని ఏదైనా ప్రదేశంపై దాడి చేసినప్పుడు ఎలా తిప్పికొట్టి భక్తులకు రక్షణ కల్పించాలి అనేది ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ విధంగా తిరుమలలోని ఒక విశ్రాంతి గహంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆక్టోపస్ డిఎస్పి నరసింహారావు సంఘ విద్రోహ శక్తులను ఎదుర్కొనేటప్పుడు ఏ విభాగం ఏ కార్యక్రమాలు నిర్వహించాలనే విషయమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో తిరుమల డిఎస్పి భాస్కర్ రెడ్డి, టీటీడీ విజీఓ గిరిధర్, ఏవీఎస్ఓలు సతీష్, గిరిధర్ పాల్గొన్నారు.

దేశం సుభిక్షంగా ఉండాలని చతుర్వేద హవనం : టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలో తొలిసారిగా చతుర్వేద హవనం నిర్వహించామని టీటీడీ ఈఓ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. ఏడు రోజులపాటు

జరిగిన చతుర్వేద హవనం బుధవారం మహాపూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. ఈవో మాట్లాడుతూ లోకకల్యాణం కోసం నిర్వహించిన ఈ హవనంలో 32 మంది రుత్వికులు పాల్గొన్నారని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం నాలుగు వేదాలను పారాయణం చేశారని చెప్పారు. టిటిడి జెఇఒ సదా భార్గవి మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి హవనాలు నిర్వహిస్తామని వెల్లడించారు. చతుర్వేద హవనం మార్గదర్శకులు చిర్రావూరి శ్రీరామశర్మ, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్‌కుమార్, హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రోగ్రామింగ్ అధికారి ప్రశాంతి, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ పాల్గొన్నారు.

ఎంఈఓను సత్కరించిన 'అప్సా' నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తిరుపతి మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కె.బాలాజిని బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వి. సుబ్రహ్మణ్యం రాజు ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. మండల విద్యాశాఖ అధికారి-2 గా బాధ్యతలు చేపట్టిన భాస్కర్ నాయక్‌నూఅప్సా యూనియన్ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అప్సా కోశాధికారి పి.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

'మెడికేర్'లో హోల్‌సేల్ అండ్ రీటైల్ సేవలు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

తిరుపతి నగరంలోని స్థానిక తిలక్ రోడ్డులో ఎస్.బి.బి సంస్థ వారి మెడికేర్ అను అతి పెద్ద హోల్ సేల్ అండ్ రిటైల్ మెడికల్ స్టోర్ బుధవారం నగర ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న వైద్య విధానంలో మార్పులకు తగ్గట్టుగా సదరు దుకాణాన్ని మంచి ప్రణాళికతో రూపొందించడం ఆనందదాయకమన్నారు. రోగులకు వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన దుకాణ యజమాని కె.వి చౌదరిని అభినందించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ రోగులకు సేవలు అందించడంలో వైద్య రంగం ఎంత ముఖ్యమో, వారు తీసుకునే మందులు అంతే ముఖ్యమని, అటువంటి మందులు ఈ దుకాణంలో ఏర్పాటు చేయడం హర్షదాయకమన్నారు. నగర మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ అందరికీ చేరువలో, అతి తక్కువ ధరలకే ఈ మందుల దుకాణం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పెరుగుతున్న జనాభాను దష్టిలో ఉంచుకొని, సరసమైన ధరలలో నాణ్యమైన అన్ని రకాల మందులను నగర ప్రజలకు అందుబాటులో ఉంచడం శుభ పరిణామం అన్నారు. మెడికేర్ సంస్థ చైర్మన్ కె.వి చౌదరి మాట్లాడుతూ తాను ఒక సాధారణ ఇటుక వ్యాపార రంగం నుంచి హోటల్ నిర్వాహకుడిగా, బిల్డర్‌గా, రియల్ ఎస్టేట్ వ్యాపారిగా ఇలా పలు రంగాలలో నిత్యం నగర ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, మొట్టమొదటిసారిగా పేద రోగులకు అతి తక్కువ హోల్సేల్ ధరలలో మందులు అందించేందుకు వైద్యరంగంలో అడుగుపెట్టడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. నగర ప్రజానీకానికి అందుబాటులో ఉండే విధంగా మెడికల్స్, సర్జికల్స్, పర్సనల్ కేర్, మామ్ అండ్ బేబీ కేర్, హెల్త్ కేర్, న్యూట్రిషన్, వెల్నెస్ వంటి అన్ని రకాల మందులు ఒకే చోట ఉపయోగపడే విధంగా ఈ మందుల దుకాణం ఏర్పాటు చేశామన్నారు. హోల్ సేల్ ధరలలో 20శాతం డిస్కౌంట్ తో ఫ్రీ హోం డెలివరీ సదుపాయం కూడా తమ దుకాణంలో అందుబాటులో ఉంటుందని, వాట్సప్ ద్వారా డాక్టర్ రాసిన ఉత్తర్వును పెడితే మందులను చేరవేస్తామని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయుర్ ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పిలుపునిచ్చారు. నగర ప్రజలు ఎస్‌బిబి మెడికల్‌షాపులో మందులు తక్కువ ధరకే ఇస్తున్నామని తెలిపారు. మెడికల్‌స్టోర్ ప్రారంభం సందర్భంగా వైసిపి నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, నైనారు శ్రీనివాస్, చాంబర్‌ఆఫ్ కామర్స్ నాయకులు పాల్గొన్నారు.

సీఏ ఫలితాల్లో .. ఎమరాల్డ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తిరుపతి నగర పరిధిలోని నరసింహతీర్థం రోడ్డు మార్గంలో గల ఎమరాల్డ్స్ ప్రొఫెషనల్ అకాడమీ విద్యార్థులు సిఏ ఇనిస్టిట్యూట్ విడుదల చేసిన ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచారని సంస్థ డైరెక్టర్లు ఇ. గిరిధర్ రెడ్డి, కె. విశ్వనాథరెడ్డి తెలిపారు. సీఏ ఫలితాల్లో పి.మనోహర్ 549, పి.భార్గవి 514, సి.నాగహిమశ్రీ 473 టాపర్లుగా నిలిచారన్నారు. ఈ ఫలితాల్లో 59.25 శాతం ఉత్తీర్ణతను సాధించామన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఇందుకు దోహదపడ్డ అధ్యాపక బందాన్ని ప్రత్యేకంగా అభినందించామన్నారు.

ఆంధ్రా ఐపిఎల్‌కు క్రికెట్ స్టేడియంలు : మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, యువత ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, దేశ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్రంలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడలను ప్రారంభించనున్నారని రాష్ట్ర యువజన క్రీడలు ,సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రివర్యులు ఆర్‌కె రోజా చెప్పారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని ఆర్కే రోజా అన్నారు. చెన్నై ఐపిఎల్ లాగా ఆంధ్రా ఐపిఎల్ క్రీడాకారులను తయారు చేయడానికి విశాఖ, తిరుపతి, మంగళగిరి, రాజమండ్రి ప్రాంతాలో 20 ఎకరాలలో క్రికెట్ స్టేడియంలను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక గ్రాండ్ రిట్జ్ హోటల్ నందు యూత్ సర్వీసెస్ అండ్ స్పోర్ట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి మోహన్ , ఎం.డి.హర్ష వర్ధన్ , సెట్విన్ సిఇఓ మురళి కష్ణ , చీఫ్ కోచ్‌లతో పర్యాటక శాఖ మంత్రి ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణ పై సమీక్షించారు.

మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్టమంతా ప్రతి సచివాలయ స్థాయిలో 17 సంవత్సరాల వయసు పైబడిన యువతకు క్రికెట్ , బాడ్మింటన్ , వాలీబాల్ , కబడ్డీ, ఖోఖో క్రీడల్లో అవకాశం కల్పించి అక్కడి నుండి మండల, అసెంబ్లీ , జిల్లా , రాష్ట్ర స్థాయిల్లో ఎంపిక జరిగి ప్రతిభ కనబరిచిన వారికి రూ. 12

కోట్లతో నగదు బహుమతులు ప్రథమ, ద్వితీయ , తతీయ స్థానాల్లో గెలుపొందిన క్రీడా కారులకు అందించనున్నామని తెలిపారు. ఆ మేరకు జిల్లా స్థాయిలో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు కావాలని అన్నారు. మరో రూ.42 కోట్లతో క్రీడాకారులకు క్రీడా కిట్స్ అందించాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనడానికి యువత కోసం ప్రత్యేక యాప్ తయారు చేసి నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వ పాఠశాలల క్రీడామైదానాలు సిద్దం చేయాలని , ప్రభుత్వ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలన్నారు.

ఈ సమీక్షలో క్రీడల చీఫ్ కోచ్ లు బాలాజీ , సయ్యద్ సాహెబ్ ,వివిద క్రీడల కోచ్ లు , ఆర్కియాలజీ ఎడి శివకుమార్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఆడుదాం ఆంధ్రా క్రీడల పై మీడియా సమావేశం లో వివరించారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-గూడూరు: వాహనదారులు రోడ్డు నిబంధనలు పా టించి ప్రమాదాలబారి నుండి ప్రాణాల్ని కాపాడు కోవాలని గూడూరు ఆర్టీవో జి ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవా రం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ జూన్ లో ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహ నాలు, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వారికి, చెక్‌పోస్ట్‌లు తప్పించుకుని వెళ్తున్న అ క్రమ రవాణా వాహనాలకు సుమారుగా రూ. 4 లక్షల జరిమానాలు విధించామన్నా రు. ముఖ్యంగా గూడూరు, చిల్లకూరు మండలాల్లో సిలికా లారీలు చెన్నై, బెంగళూరుకు అధిక లోడ్‌తో వెళ్లడ మే కాకుండా, టార్పార్ పట్టలు లేకుండా వెళుతూ ప్ర మాదాలకు కారణమవుతున్నాయని తెలిపా రు. వాటిపై మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ల ద్వారా నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రమా దాల నివారణపై పట్టణంలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు భద్రతా వారోత్సవాల పై అవగాహనా కార్యక్రమాల ద్వారా అహగాహన కల్పించి వారి ద్వారా తల్లిదండ్రులను చైతన్యపరిచే లా కృషి చేస్తామన్నారు. గూడూరు జాతీ య రహదారి పోటుపాలెం జంక్షన్ వద్ద ప్రమాదాలను అరికట్టేందుకు హైవే అధికారులతో మాట్లాడి సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గూడూరు-వెంకటగిరి మార్గమధ్యలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారని, ఈ ట్రాఫిక్‌ను నియం త్రించేందుకు పోలీస్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసేందుకు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డితో చర్చించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు అన్ని ధ్రువీకరణ పత్రాలతో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రభుత్వ రాబడి పెంచేలా కృషి చేస్తానన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ప్రాణం పోసే శక్తి లేని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఒక్క ప్రాణానికి కూడా నష్టం కలుగకుండా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. తన హయాం లో ఆర్టీవో కార్యాలయ సిబ్బంది ఎలాంటి అవినీతికి పాల్పడే ఆస్కారం లేకుండా పనిచేసేలా పర్యవేక్షిస్తానని తెలిపారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: స్థానిక త్యాగరాజ వీధిలోని శ్రీ కల్యాణ వీరభద్రస్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ క్లబ్, ఆంధ్ర మహిళ మండలి సహకారంతో 37 మంది పేద వికలాం గులకు బుధవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమానికి దాతగా నిర్మలమ్మ వ్యవహరించి, రూ.5 వేలు అందిం చారు. ఈ కార్యక్రమానికి ఇన్నర్ వీల్ క్లబ్ , ఆంధ్ర మహిళ మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెడ్ సంస్థ ప్రతి నెలా క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణువందన, కార్యదర్శి శశి రేఖ, సభ్యులు లక్ష్మీ, ప ద్మ, పరంజ్యోతి, ఆంధ్ర మహిళ మండలి అధ్యక్షురాలు జమున, సభ్యులు స్నేహ, సుధీర్, శ్రీనివాస ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమందలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ఎల్లమంద గ్రామ పంచాయతీలో తిరు పతి స్విమ్స్ ఆసుపత్రి పింక్ బస్ ఆధ్వర్యంలో మహిళలకు బుధ వారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశానుసారం ఎల్లమంద గ్రామ పంచాయతీ ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలని, ప్రాథమిక దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాథమిక వైద్య కేంద్రం లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. ప్రతి మహిళకు అన్ని రకాల క్యాన్సర్లకు సంబంధించిన సర్జికల్, రేడియేషన్, అంకాలజీ విభాగాలలో రాష్ట్రంలోని గుర్తింపు పొందిన డాక్టర్లతో పరీక్షలు చేయించి మహిళలకు చికిత్స అందజేస్తా మన్నారు. పంచాయతీలో 84 మంది మహిళలు వ్యాధి నిర్ధారణ పరీ క్షలు చేయించుకున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ రాణి, ఎంపీటీసీ సరస్వతి, ఎంపీడీవో అమర్‌నాథ్, స్విమ్స్ డాక్టర్లు మధుబాబు, సౌమ్య, ఏడీఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

పట్టణ సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-గూడూరు: పట్టణంలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తుం డటంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజారోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని మురుగు కాలువలు శుభ్రం చేయించాలని జన సేన పార్టీ నాయకులు, చిరంజీవి యువత నాయకులు బుధవారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, చిరంజీవి యువత అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ మాట్లాడుతూ పట్టణంలోని పెద్ద మసీదువీధిలో తేలిక పాటి వర్షం కురిసినా మురుగునీరు వర్షపునీటితో మమేకమై ప్రవహి స్తోందన్నారు. దీంతో రోడ్లు దుర్గంధభరితంగా మారుతున్నాయన్నా రు. దీంతో కాలువల మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ చే యించాలన్నారు. అలాగే పట్టణంలోని డీఆర్‌డబ్ల్యూ మహిళా కళా శాల, సాధుపేట సెంటర్, దర్గా వీధి, బనిగిసాహెబ్ పేట, అరుంధతీ పాలెం ప్రాంతాలలో కుక్కల బెడద తీవ్రంగా ఉందన్నారు. ఆయా ప్రాంతాలలో పాదచారులు, ద్విచక్ర వాహనచోదకులను శునకాలు తరుముతుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నం దున పట్టణంలో కుక్కల బెడదను నివారించాలని కోరారు. అంతకు ముందు గూడూరు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిటికిరి వెంకటేశ్వర్లుకు శాలువా, పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చందు, సునీల్, కుమార్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా శివరామ సుబ్బయ్య

ప్రజాశక్తి-ఓజిలి: మండల నూతన తహశీల్దార్‌గా ఏ.శివరామ సుబ్బయ్య బుధవారం పదవీ బాధ్యతలను స్వీక రించారు. అన్నమయ్య జిల్లా రాజం పేట మండలంలో డిప్యూటీ తహసీ ల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.శివ రామ సుబ్బయ్య పదోన్నతిపై మం డల తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవె న్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివద్ధి పదంలో నడిపిస్తానన్నారు. అనంతరం విఆర్‌ఒలు, విఆర్‌ఎ, రెవె న్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధు ల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ముందుగా డిప్యూ టీ తహశీల్దార్ సాయి ప్రియాంక, ఆర్‌ఐ విజయ్ కుమార్, వీఆర్‌వో లు, వీఆర్‌ఏలు తహశీల్దార్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పెళ్లకూరు: మండలంలోని అర్ధమాల గ్రామంలో బుధవారం ఉమెన్స్ అండ్ చిల్డ్రన్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయలక్ష్మి నాడు-నేడులో జరుగుతున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను పరిశీలించి, పని విధానం అడిగి తెలుసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం చెంబేడులో పూర్తయిన భవనాన్ని, చిల్లకూరు, అక్కగారిపేట నేషనల్ హైవేలో పూర్తిగా పోయిన అంగన్‌వాడీ భవనాలకు ఇచ్చిన పరిహారంతో స్థల పరిశీలన చేసి వేగవంతంగా భవన నిర్మాణం చేయాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్.రామయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ ఆశ బేగం, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తాం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణ ప్రజల కోరిక అసంపూర్తిగా నిలిచిపోయిన ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తున్నామని, రాబోయే తొమ్మిది నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించా రు. బుధవారం గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్‌లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రాంతాన్ని ఎమ్మెల్యే వరప్రసాద్, ఆర్ అండ్ బి అధికారులతో పరిశీలించారు. ఏ ఏ ప్రాంతాల్లో సర్వీస్ రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం జరుగుతుందో అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆక్రమణల తొలగింపు పనుల వేగవంతం పై ఎమ్మెల్యే పలు సూచనలు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ పట్టణ ప్రజల కల ఫ్లైఓవర్ బ్రిడ్జి గత పది సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్మాణ పనులకు అదనపు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఏ ఏ ప్రాంతాల్లో సర్వీస్ రోడ్డు, ఫ్లైనేజీ వ్యవస్థ, ఇతర నిర్మాణాలు జరుగుతున్నాయో అధికారులతో పరిశీలిం చామని ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరలో నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, నాయకులు సతీష్ రెడ్డి, మురళి, గోపి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

గురువులను గౌరవించడం మన సంప్రదాయం

ప్రజాశక్తి-క్యాంపస్: చదువు చెప్పిన, సంస్కారం నేర్పిన, ఉన్న తంగా ఎదగడానికి కృషి చేసిన గురువులను విద్యార్థులు సన్మానించడం, సత్కరించడం, గౌరవించడం మన సాంప్రదా యమని ప్రధాన వక్త గుంత లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, ఎబిఆర్‌ఎస్‌ఎం సంయుక్త ఆధ్వర్యంలో సంస్కృత విశ్వవిద్యాలయంలోని డాక్టర్ అన్నారావు ఆడిటోరియంలో వ్యాస పౌర్ణమి సందర్భంగా గురుపూజ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి.రామిరెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎస్ఆర్ కష్ణమూర్తి, భారతీయ వి ద్యా భవన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ రాజు, ప్రొఫెసర్ గణపతిభట్, ప్రధాన వక్తగా ఎబిఆర్‌ఎస్‌ఎం జాతీ య కార్యదర్శి గుంత లక్ష్మణ్ హాజరయ్యారు. తిరుపతిలోని విద్యా, వైద్యం, సాంస్కృతిక రంగాలలో నిష్ణాతులైన, సమాజ సేవ చేసిన తొమ్మిది మందిని సన్మానించారు. వీరిలో కంచి మఠం ఆస్థాన విద్వాంసులు గణేష్, ఉపకులపతి ప్రొఫెసర్ జీఎస్ఆర్ కష్ణమూర్తి, భారతీయ విద్యాభవన్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సత్యనారాయణ రాజు, ఎస్వీ ఆయుర్వేదిక్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మురళీకష్ణ, మహిళా విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ దువ్వూరు జమున, సిమ్స్ సర్జికల్ ఆంకాలజిస్ట్‌గా పని చేస్తున్న డాక్టర్ మణిలాల్, ప్ర ఖ్యాత ఆక్యుపెంచరిస్ట్ డాక్టర్ బాలాజీ, సంస్కృత విశ్వవిద్యా లయానికి చెందిన ప్రొఫెసర్ దీప్త, ప్రొఫెసర్ గణేష్ భట్ మొదలగువారు ఉన్నారు. ఈ సందర్భంగా గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ భారత దేశ సంస్కృతిలో గురువుకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని మనందరికీ వేద వ్యాసుడు తొలి గురువు అని వ్యాసుని యొక్క జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా గురువందన కార్యక్రమాన్ని అన్ని విద్యాలయాలలో ఎబిఆర్ ఎస్‌ఎం నిర్వహిస్తున్నదని వెల్లడించారు. కార్యక్రమంలో ఎబిఆర్‌ఎస్‌ఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రొఫెసర్ సి.వాణి, రాష్ట్ర కోశాధికారి ప్రొఫెసర్ ఎం.రాజశేఖర్, మీడియా ఇన్చార్జ్ డాక్టర్ మహేంద్రనాథ్ చౌదరి, తిరుపతిలోని వివిధ విశ్వ విద్యాలయాలు, ఐఐటి, ఐజర్ మొదలైన ఉన్నత విద్యాసంస్థ లకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

డ్యాంలోకి దూకేందుకు యత్నించిన భక్తుడు

ప్రజాశక్తి-తిరుమల: తిరుమలలో ఓ వ్యక్తి హల్ చల్ చేశాడు. బుధవారం భక్తుడు నరేంద్ర సిగరెట్ తాగే అలవాటు ఉండటంతో, రెండు రోజులుగా సిగరెట్ తాగేందుకు వీలులేకపోవడంతో ఒక్కసారిగా గోగర్భం డ్యాం వద్దకు చేరుకుని డ్యాంలోకి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. అక్కడున్న టిటిడి విజిలెన్స్ సిబ్బంది చూసి నరేంద్రకు కౌన్సిలింగ్ ఇచ్చి తర్వాత వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మణిపూర్ క్రిష్టియన్లకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

ప్రజాశక్తి-తిరుపతి సిటి: తిరుపతి ఈస్ట్ మిషన్ కాంపౌండ్ చర్చి నుంచి తిరుపతి యునైటెడ్ క్రిస్టియన్ చర్చెస్ ఆధ్వర్యంలో పాస్టర్ అరూల్ అరసు, ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉన్ మణిపూర్ రాష్ట్రంలో మృతి చెందిన క్రైస్తవ కుటుంబాలకి సంఘీభావం తెలుపుతూ బుధవారం తిరుపతిలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ భవాని నగర్ మున్సిపల్ ఆఫీస్ మీదుగా ప్రదర్శనగా వచ్చి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ కొవ్వొత్తుల్ని వెలిగించి ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఈ మారన హోమంలో వందలాది గిరిజన క్రైస్తవులు మరణించారని వారికి ఎక్స్‌గ్రేషియా మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వాలు చొరవ చూపి అక్కడ శాంతి భద్రతలు కల్పించాలని అనేక వందల మంది అడవులకు వెళ్లి నివసిస్తున్నారు అని వారికి పునరావాసం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్లు పాల్ రాజ్, షేగ్గయి, నవీన్ లాజరస్, రుద్రపాల్, లక్ష్మీపతి, పీటర్, మోసెస్, తిమోతి, దిలీప్ కుమార్, పలు క్రైస్తవ నాయకులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి-వెంకటగిరి: పట్టణంలోని ఆర్‌విఎం హైస్కూల్‌లో 1983-84 సంవత్సరం విద్యార్థులు బుధవారం టీవీని డాక్టర్ విబి సాయి కష్ణ యాచంద్ర చేతుల మీదుగా అందించారు. ప్రతి స్కూల్లో డిజిటల్ క్లాసులు జరుగుతున్న తరుణంలో పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాల పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ క్లాసులకు సంబంధించి టీవీని క్లాస్ రూమ్‌లో ఏర్పాటు చేసి సాయి కష్ణయాచంద్ర చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కరుణాకర్, శ్రీధర్, బాబు, వెంకటయ్య, పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో డిగ్రీ సర్టిఫికెట్స్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చదివిన విద్యార్థులు డిగ్రీ, పిజి తదితర సర్టిఫికెట్స్ పొందడానికి సరికొత్త ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశ పెడుతున్నామని విసి ఆచార్య కె.రాజారెడ్డి తెలిపారు. బుధవారం ఈ విధానానికి సంబంధించిన క్యు ఆర్ కోడ్‌ను వారు రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, పరీక్షల డీన్ ఆచార్య కిశోర్, పరీక్షల నియంత్రణాధికారి మూడే దామ్లానాయక్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్వీయూ పరీక్షల విభాగంలో నూతన మార్పులకు స్వీకారం చుట్టడంలో భాగంగా మొదటి దశలో దూరప్రాంతంలో ఉన్న విద్యార్థులు తమ సర్టిఫికెట్లు పొందాలంటే విశ్వవిద్యాలయంలోకి వచ్చి సంబంధిత చలానాలను బ్యాంకుల్లో చెల్లించాల్సిన అవసరం లేదని, వారున్న ప్రాంతం నుంచి పేమెంట్ గేట్ వే ద్వారా చెల్లించవచ్చని తెలిపి, దానికి సంబంధించిన క్యు ఆర్ కోడ్ ఆవిష్కరించారు. డిగ్రీ లేదా ఇతర సర్టిఫికెట్లు కావలసిన విద్యార్థి http://svuexams.edu.in/certificateportal ద్వారా వెబ్‌సైట్ లోకి ప్రవేశించి, పేరు, సెల్ నంబర్, మొదలైన వివరాలతో దరఖాస్తు పూర్తిగా నింపితే ఆసర్టిఫికెట్‌కు ఎంత డబ్బు కట్టాలో కంప్యూటర్ లో చూపిస్తుందని,పేమెంట్ గేట్ వే ద్వారా చెల్లించి, సంబంధిత రసీదును ప్రింట్ తీసుకొని అప్లికేషన్ తో పాటు విశ్వవిద్యాలయానికి చేర్చాలని అన్నారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ మాట్లాడుతూ దూరప్రాంతాల నుండి వచ్చి చలానా కట్టడంలో ఇబ్బందులు ఎదుర్కొనే విద్యార్థులకు ఈ అవకాశం బాగా ఉపయోగపడుతుందన్నారు. విశ్వవిద్యాలయానికి చేరవలసిన రుసుము నేరుగా ఆన్లైన్ లో చేరుతుందని, పారదర్శకతలో సాంకేతిక పరంగా ఇది ఆధునిక విధానమని వారన్నారు. కార్యక్రమంలో ఫైనాన్స్ అధికారి నగేష్, మీడియా కో ఆర్డినేటర్ పిసి.వెంకటేశ్వర్లు, పరీక్షల విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు రొట్టెల వితరణ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: అఖిల భారత బీమా ఉద్యో గుల సంఘం విజ్ఞాన వారోత్సవాలలో భాగంగా బుధ వారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లోని రోగులకు ఎల్‌ఐసి ఉద్యోగులు రొట్టెలు, పండ్లు వితరణ చేశారు. ఆఫీసర్ కృష్ణకాంత్, డాక్టర్ ప్రకాశ్, ఫార్మాసిస్ట్ అన్నా దొరై ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్య దర్శి ఎన్.లక్ష్మణకుమార్ మాట్లాడుతూ తమ యూని యన్ సామాజిక కార్యక్రమాల్లో ఎల్లవేళలా ముందుం టుందని, అందులో భాగంగా ఈనెల 7వ తేదీ ఎల్‌ఐసి కార్యాలయ ఆవరణలో స్విమ్స్ రక్తనిధి బ్యాంకు వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈ రక్తదాన కార్యక్రమంలో రక్తం ఇవ్వడానికి ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించవల సిందిగా కోరారు. దస్తగిరి-9949051900, లక్ష్మణ కుమార్-9940844925. కార్యక్రమంలో దస్తగిరి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, సహాయకార్యదర్శి వే లాయుధం, కోశాధికారి షణ్ముగం, యూనియన్ నాయ కులు గణేష్ బాబు, రమేష్, పోకనాధం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-పెళ్లకూరు: మండలంలోని తాళ్వాయిపాడు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. హైస్కూల్ ప్రారంభించిన నాటినుండి 10వ తరగతి లో 100 శాతం ఫలితాలను సాధిస్తూ 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో జిల్లాలో 9వ ర్యాంకు, మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన ఘనత తాళ్వా యిపాడు ఉన్నత పాఠశాలకు దక్కిందని ప్రధానోపాధ్యాయుడు గిండి సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఈ పాఠశాల నుండి బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడు చలం బాబు, శేఖర్ బాబు, శ్రీనివాసులు రెడ్డి, అమ్మని లను సర్పంచ్ భర్త కుమారి వీర కుమార్, మాజీ సర్పంచ్ అనురాధ దంపతులు, విద్యా కమిటీ ఛైర్మన్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు శాలువాలు కప్పి, పూలమా లలు వేసి, బహుమతులతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గంగా బత్తిన శ్రీనివాసులు, కె.బాల య్య, జి. రవికుమార్, కె.చంద్రయ్య, జి రామకష్ణ, ఎల్.ప్రసాద్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

7-8 తేదీల్లో వార్షిక అవతార మహోత్సవాలు

ప్రజాశక్తి-తిరుచానూరు: జులై 7-9 తేదీల్లో శ్రీసుందరరాజ స్వామి వార్షిక అవతార మహోత్స వాలు వైభవంగా జరగనున్నాయి. ఈ మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2 నుండి 3.30 గంటల వరకు శ్రీ కష్ణస్వామి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు శ్రీ పద్మావతి అమ్మవారి ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది.

ఉమ్మడి జిల్లాకు చీకటి రోజు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: విజయ డెయిరీని అమూల్ సంస్థకు ధారాదత్తం చేయడం చిత్తూరు జిల్లా చరిత్రలోనే చీకటి రోజుగా మిగిలిపోతుందని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ బుధవారం ఒక ప్రకటనలో వాపోయారు. పాదయాత్రలోనూ, ఎన్నికల సభల్లోనూ విజయ డెయిరీని తిరిగి తెరిపిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన సీఎం జగన్ మోహన్ రెడ్డి, పాడి రైతులను నిలువునా మోసం చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే పాడి రైతులకు లీటర్ పై రూ.4 రూపాయలు పెంచి ఇస్తానని ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం సహకార రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు.రూ.650 కోట్ల విలువైన విజయ డైరీ ఆస్తులను ఏకపక్షంగా గుజరాత్ కు చెందిన కంపెనీకి కట్టబెట్టడం వెనుక భారీ స్థాయి అవినీతి కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ప్రజల ఆస్తిని దోచుకోవడం, దాచుకోవడమే అజెండాగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుం దని దుయ్యబట్టారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట గ్రామపంచా యతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐ టియుసి శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి వైఎస్ మణి, మండల కార్యదర్శి మోహన్ రెడ్డిలు పంచాయతీ కార్మికులతో కలిసి బుధవారం ఈవోపీఆర్‌డీ రత్నమ్మను కలిసి వినతిపత్రం స మర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రేణిగుంట పంచాయతీ కార్మికులు గత మూడు నెలలుగా జీతాలు అందక అనేక ఇబ్బం దులు పడుతున్నారని వారికి వెంటనే జీతాలు నెల నెలా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే తిరుచానూరు, శెట్టిపల్లి, అవిలాల పంచా యతీలలో కార్మికులకు రూ.12 వేలు నుండి రూ.15 వేల వేతనం పెంచి ఇస్తున్నారని, మన పంచాయతీలో రూ.12 వేలు కూడా ఇవ్వడం గగనంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చం ద్రకళ, తిరుపాలు, చిన్నయ్య, షణ్ముగం, గోవిం దమ్మ, వెంకటమ్మ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పుంగనూరు జాతిని సంరక్షించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి అనుబంధ గోశాలలో ఉన్న అరుదైన పుంగనూరు జాతి ఆవులు, ఎద్దు లను సంరక్షించాలని ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ అంజూరు శ్రీనివా సులు గోశాల సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన గోశాలను తనిఖీ చేశారు. ఓ పుంగనూరు జాతి ఆవు దూడకు జన్మనివ్వడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడాలనీ, ముఖ్యంగా పుంగనూరు జాతిని సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

శునకాలకు ఉచిత టీకాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రపంచ 'జూనోసిస్ దినోత్సవం' సంద ర్భంగా స్థానిక సంత మైదానంలోని ప్రాంతీయ పశువుల ఆసుపత్రిలో గురువారం శునకాలకు ఉచితంగా రేబీస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సహాయ సంచా లకులు డాక్టర్ ఎన్వి శ్రీకాంత్ బాబు బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎగువ వీధి, వాంపల్లి, తొట్టంబేడు, పూడి పశు వైద్యశాలలో కూడా టీకాలు అందుబాటులో వుంచామన్నారు. పెంపుడు కుక్కల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. 1885 జూలై 6వ తేదీన లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త పిచ్చికుక్క కరిచిన బాలుడిపై రేబీస్ టీకాను విజయవంతంగా ప్రయోగించినం దుకు గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా జూనోసెస్ దినోత్సవం జరుపుకుంటారన్నారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను జూనోసెస్ సంక్రమిక వ్యాధులు అంటారని ఆయన అన్నారు.

వైసిపి వైపే మైనార్టీలు: ఖాదర్ బాషా

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలూ మైనా రిటీ వర్గాలకు చేయని సంక్షేమ కార్యక్రమాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించి మైనారిటీ వర్గాల అభివద్ధికి దోహదపడ్డారని రాష్ట్ర వైసీపీ మైనారిటీ అధ్యక్షులు, మాజీ వక్ఫ్ బోర్డు రాష్ట్ర ఛైర్మన్ ఖాదర్ బాషా స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ' హర్ దిల్ మే వైయస్సార్, హమ్ సబ్ జగన్ కే సాద్ ' అనే నినాదంతో రాష్ట్రంలోని 5600 మసీదుల ప్రాంగణాల్లో ఆయా జిల్లాల మైనారిటీ అధ్యక్షులు, వైసీపీ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. గతంలో అధికారం చేపట్టి మైనారిటీ వర్గాలను విస్మరించిన చంద్ర బాబుపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సయ్యద్ మహమ్మద్ ఖాద్రి, సిరాజ్ భా ష ,రసూల్, చాన్ భాష, అబ్దుల్ లతీఫ్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అధ్యా పక రంగంలో ఎన్నో సంవత్సరాలుగా వర్సిటీకి సేవలందించి విశ్రాంతి పొందిన ఆచార్యుల పలు సమస్యలను పరిష్కరించా లని బుధవారం ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డికి ఎస్వీయు విశ్రాంత అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు ఆచార్య పి. ఆది నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సంద ర్భంగా విశ్రాంత అధ్యాపకులు అందరూ తమ సమస్యలను పరిష్కరించడంలో ఉపకులపతి ఆచార్య కే.రాజారెడ్డి చొరవ చూపడంతో ఆయనను దుశ్శాలువ, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు పి. ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విశ్రాంత అధ్యాపకులకు అపరిస్కృతంగా ఉన్న పలు సమస్యలను, యూ జీసీ అందిస్తున్న అనేక పథకాలను, ప్రయోజనాలను, విశ్రాం త ఆధ్యాపకుల సేవలను తిరిగి వర్సిటీ ఉన్నతికి వినియో గించుకోవాలని విశ్వవిద్యాలయాల యాజమాన్యాలు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సంయుక్తంగా వారి సేవలను వినియో గించుటకు కార్యచరణ పథకం రూపొందించేందుకు అవ కాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆచార్యులు కష్ణారెడ్డి, తిలక్, శ్రీనాథ్, చంద్రశేఖర్ రెడ్డి, అప్పారావు, విశ్రాంత అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇండియన్ పాస్పోర్ట్ మిస్సింగ్

శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని కలవగుంట గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణకు చెందిన ఒరిజినల్ ఇండియన్ పాస్పోర్ట్ నంబర్ W2237291 వారు తమ గ్రామంలో ఇల్లు మారుతుండగా దారపోయినదని ఎవరికైనా దొరికితే 6281172994 ద్వారా తమకు సమాచారం ఇవ్వగలరని కోరుతున్నారు.

గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి కోర్టు
గూడూరు
O.S. No. 197 / 2020
టి. సునీల్ కుమార్ .....వాది
Vs
1. కె. వేణుగోపాల్ మరియు ఇతరులు
......ప్రతివాదులు
To
D1. కొర్రపాటి వేణుగోపాల్
S/o సత్యనారాయణ, సంయుక్తనగర్,
గూడూరు టౌన్, తిరుపతి జిల్లా.
వాది పై దావా మీ మీద దాఖలు చేసి యున్నందున మీ పై దావా మరియు పిటిషను నెం.455/2020 మీకు నోటీసుకు గాను తేది. 24-07-2023 న వాయిదా వున్నందున మీరు ఉదయం 10 గం॥లకు పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకొనియెడల, మీ పరోక్షమున దావా మరియు పిటిషను తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా : 24-07-2023
ఇట్లు,
పి. భాస్కర్‌రావు,
వాది యొక్క అడ్వకేట్,
సెల్ నెం: 9440457111.